# టీకప్పులో తుఫాను

వంటింట్లోకి వచ్చి పుస్తకాలు టేబిలు మీదకు విసిరి

"హా! చంద్రమతీ! అని మూర్ఛిల్లును." అని ఒక కేక వేసి కమల ప్రక్కన కూర్చున్నాడు పరమేశ్వరరావు.

కోస్తున్న అరటికాయలను ఆపేసి ఒక్కసారి ఉలిక్కిపడి చూచింది కమల.

'అటుల చూచెద వేల నే కాటుక కండ్లతో! 'సోడా' అన్నాడు ఆయాసంగా కమల జడ పట్టుకొని పరమేశ్వరరావు.

'కత్తి కొట్టులో దొరుకుతుంది' అంది కమల జడ లాక్కోవడానికి ప్రయత్నిస్తూ.

'నాకు పరిహద్దులవరకూ విచారం వస్తున్నది. మంచినీళ్లు' అన్నాడు పరమేశ్వరరావు కళ్ళజోడు తీస్తూ.

'కూజాలో ఉన్నాయి.' అంది కమల అరటికాయలు కడుగుతూ.

'ఛీ! భారతనారీ! పతిసేవని ఎంత కష్టపెట్టుచుంటివి!' అన్నాడు టై వేసుకుంటూ పరమేశ్వరరావు.

మాట్లాడలేదు కమల.

'కమలా!' అన్నాడు పరమేశ్వరరావు దప్పబడిపోయి.

'ఊ...' అంది కమల అరటికాయ తొడిమ కోస్తూ.

కోకా శ్రీసుధ

'కమలం'...అన్నాడు పరమేశ్వరరావు మళ్ళీ.

'ఊ...' అంది కమల మళ్ళీ.

'ఓహో! కమలాదేవిగారూ!' అన్నాడు చెవిమీద చేయి పెట్టుకుని రాగయుక్తంగా పరమేశం.

'అబ్బబ్బ! నన్ను పని చేసుకోనీయండీ! ఇంకా స్నానంకూడా చేయలేదు' అంది కమల చిరాకు వ్యక్తపరుస్తూ. పరమేశ్వరరావు మౌనవ్రతం పూనాడు హఠాత్తుగా.

అరటికాయలు పొయ్యిమీద వేసి, పప్పులో నీళ్ళుపోసి స్నానం చేయడానికి వెళ్తూ పరమేశ్వరరావు వంక చూచింది కమల. పరమేశ్వరరావు రెండు మోకాళ్ళమధ్య తలపెట్టి కూర్చున్నాడు.

కమల స్నానానికి వెళ్ళింది.

కొంతసేపయినాక కమల స్నానంచేసి వచ్చింది. ఇల్లంతా పొగ ఆక్రమించింది. పప్పు మాడువాసన వేస్తున్నది.

పుల్లలు ఎగద్రోసి, పప్పు క్రిందపెట్టి పరమేశ్వరరావు వైపు చూసింది కమల.

పరమేశం కళ్ళనుంచి గంగాభవానీ ప్రవహిస్తున్నది.

'అదేమిటీ! విచారం పరిహద్దులు దాటిందే' అంది కమల మాడిన పప్పుకేసి చూస్తూ.

మంచి కోపంతో లేచి బయటకు వెళ్లాడు పరమేశ్వరరావు.

దారిలో ఉన్న గ్లాసు శబ్దం చేసుకుంటూ వంత పలికింది.

తిన్నగా వెళ్లి "మిటీరా మెడికా" పుస్తకం తిరగవేస్తూ మహత కుర్చీలో కూర్చున్నాడు పరమేశ్వరరావు.

కొంతసేపటికి కమల కాఫీ పట్టుకొచ్చింది.

పొడి దగ్గు దగ్గింది కమల.

పరమేశం తల ఎత్తలేదు.

ఏమండీ అంది కమల కాఫీ బల్లమీద పెడ్తూ.

'ఊ' అనలేదు పరమేశ్వరరావు.

'ఏమండీ!' అంది కమల మళ్ళీ ఇంకో కుర్చీ దగ్గరకు లాక్కుంటూ.

మాట్లాడలేదు పరమేశ్వరరావు.

కుర్చీలో కూర్చోకుండా చివాలున లేచి వెళ్ళిపోయింది కమల.

"పరమేశం!" అనే కేక బయటనుంచి వినపడింది.

బయటకు వెళ్ళిపోయాడు పరమేశం.

చూస్తున్న ఆఫీసు కాగితాలు అట్టే వుంచి బయటకువచ్చి చల్లారిపోయిన కాఫీ వంక విస్తుపోయి చూచింది కమల.

అప్పుడు టైము ఆరయ్యింది.




చర్మపు బాధల కన్నిటికి

"సైబాల్"

చర్మవ్యాధు లన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, నివ క్రిమి నాశనియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబిస్, మొటిమలు, తామర, కాలిపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధి చెందినది.

"రమణీస్ బేబి గ్రైప్"

తయారీదార్లు

దిసౌత్ ఇండియన్

మాన్యుఫాక్చరింగ్ కంపెని, మధుర.

డిస్ట్రిబ్యూటర్లు

సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్.

బరంపురం (గంజాం), బొంబాయి. బెంగుళూరుసిటీ.



ఆ పోవడం, పోవడం రాత్రి 9-30 గంటలకు వచ్చాడు పరమేశ్వరరావు.

'భోజనానికి వస్తారా!' అంది కమల గోడ వైపు చూస్తూ.

మాట్లాడకుండా సిగిరెట్టు వెలిగించాడు.

"సిగిరెట్లు కాలిస్తే ఆరోగ్యం పాడవుతుందని తెలియదు కాబోలు కాబోయే డాక్టరుగారికి!" అంది కమల గోడవైపు చూస్తూనే.

లోలోపల నవ్వుకుంటూ బూట్లు విప్పుకుంటున్నాడు పరమేశం.

"నా కాకలిగా వుంది" అంది కమల కీర్తం తీస్తూ.

బూట్లు విప్పి తిన్నగా వంటింట్లోకి వెళ్ళాడు.

ఎన్నడూ లేని అలవాటు చూసి ఆశ్చర్యపోతూ అతనిని అనుసరించింది కమల.

భోజనం దగ్గర తన ఇష్టమైన అరటికాయ వేపుడును గురించి పొగడలేదు పరమేశం.

తనకిష్టం కానటువంటి ఆహారనుగురించి చర్చించలేదు కమల.

భోజనాలు అయినాక కమల వంటింట్లో పనంతా చూసుకుని వచ్చేసరికి పరమేశం మంచంమీద పడుకుని చదువుతున్నాడు.

కమలకేమీ తోచక ఆఫీసు కాగితాలు చూస్తూ కూర్చుంది.

పరమేశం నిద్రపోయాడు.

ఈ అకాలపు తుఫాను అర్థంకాక లైటు ఆర్పి నిద్రపోయింది కమల.

6 గంటలకు లేచాడు పరమేశం.

పనిమనిషి తలుపు బాదుతూవుంది.

'వస్తున్నా' అంటూ సమాధానం చెప్పి తలుపుతీసి బ్రష్‌నోట్లో పెట్టాడు పరమేశం.

6-30 కల్లా స్నానం అయింది.

కమల ఇంకా నిద్రపోతూనే వుంది!

పరమేశం పొయ్యి వెలిగిస్తున్నాడు ఆకలి బాధకు తాళలేక.

"అదేమిటిబాబు! అమ్మాయి గోరిని లేపండి" అంది పనిమనిషి నవ్వుతూ.

'అమ్మాయి గోరికి అమ్మోరు పూనింది' అన్నాడు పరమేశ్వరరావు కాస్త గట్టిగా—అంటే ఇంటి పెంకులకు చలనం కలిగేటట్టు.

పనిమనిషి నవ్వుకుంటూ ఇల్లూడ్వడానికి లోపలికి వెళ్ళింది.

వెంటనే తిరిగివచ్చి అతనిదగ్గర నిలబడింది.

ఏమిటీ అట్లా నిలపడ్డావు అన్నాడు పరమేశం 7-30 కు జరగబోయే క్లాసు తలుచుకుంటూ.

"అమ్మాయిగోరికీ "కాక కాసింది" బాబూ" అంది ఆదుర్దాగా పనిమనిషి.

అట్లాగే పరిగెత్తాడు పరమేశం లోపలికి.

నవ్వుకుంటూ పొయ్యి విసరడం మొదలుపెట్టింది పనిమనిషి.

కమల దగ్గరకువెళ్ళి వీపు తట్టుతూ కమలా అన్నాడు ఆదుర్దాగా పరమేశం.

'ఊఁ' అంది బలహీనంగా కమల.

'జ్వరం వచ్చిందా?' అన్నాడు విచారంగా పరమేశం.

'ఊఁ...' అంది కమల.

డాక్టర్ని పిలవనా?' అన్నాడు.

'వద్దుగాని ఇలా కూర్చోండి'

పరమేశం ప్రక్కలో కూర్చున్నాడు.

'నిన్న నామీద కోపం ఎందుకొచ్చింది?' అంది కమల.

"నీమీదా - కోపమా - అట్టే లేదులే - నీతోడు!" అన్నాడు పరమేశం.

"ఆఫీసునుండి వచ్చాక చాలా చిరాకుగా వుంటుందని మీరే ఒప్పుకున్నారు కదా! మళ్ళీ నన్నిలా ఏడిపిస్తే ఎలా" అంది కమల.

"అదికాదులే. నిన్న పేపర్లో ఒక సైంటిస్టు చిన్న ప్రకటనచేశాడు.

ఆఫీసులో పనిచేసే ఆడవాళ్ళందరికీ సామాన్యంగా బట్టతలలు రావడానికి అవకాశాలున్నాయట! నీకు బటతలవొస్తే ఎలా వుంటావో అని అడుగుదామను కున్నా" అన్నాడు పరమేశం.

ఏమాత్రం నవ్వు కనపడనీయకుండా.

'ఓస్ ఇంతేనా' అంటూ లేచికూర్చుంది కమల.

"జర్వం..."అన్నాడు పరమేశం ఆశ్చర్యంగా. "పోయింది" అందినవ్వుతూ కమల.

"అబ్బాయిగోరూ కాఫీ కాగింది" అని పనిమనిషి కేక వేసింది.

పరమేశ్వరరావు ముంగమూతి పెట్టు కూర్చున్నాడు.

పనిమనిషి మాడిన పప్పు గిన్నెతో సహా తీసుకువెళి పోయింది. ★


కలవరపడు స్త్రీలకు



"కుమారి"(మాత్రలు) మరువకండి. మీ ఆరోగ్యం రక్షించును. చింతఅనవసరం

వెల (సాదా) రు. 3/-
(స్పెషల్) 5/-
(ఎక్స్ట్రా స్పెషల్) 8/-
పోస్టేజి ప్యాకింగ్ ప్రత్యేకం

Mrs. P. Devee, F.D.S. (AP) Calcutta-40.
స్టాకిస్టు: Indo Medical supplies
No. 3 Paul'appan st. Seven wells Madras - 1

అధైర్య పడవద్దు

శాస్త్రీయమైన, నిజమైన SEX—ADVICE పొందవచ్చును. మీకు ఉండుకొన్న లక్షణములు వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది.

డాక్టరు రత్నంసన్స్,(Estd 1904)
మలకపేట బిల్డింగ్సు-హైద్రాబాద్-2.
(దక్కన్)

కేశాలు పొడవుగా పెరిగినచో
రకరకాలుగా అలంకరించుకోడం చాలా సులభం

కేశవర్ధనిని






ఉపయోగించి కేశాలు
వృద్ధిచేసుకోండి!

తలలో చుండు ఎందుకుచేరాలి? కురుపులు. దురద ఎందుకు పుట్టాలి? వెంట్రుకలు అకాలంలో ఎందుకు నెరియాలి? దాగివున్న కుంతల శోభ ఎందుకు వెల్లడి కాకూడదు?

కేశవర్ధనితో దాగియున్న కేశసౌందర్యం వెల్లడి కానివ్వండి.

కేశశుభ్రతకు, సువాసనకు షాంపూ వాడండి

కేశవర్ధిని అ 14; షాంపూ అ. 14; పోస్టేజి అదనం. అన్నిచోట్లా లభించును

కేశవర్ధని ప్రాడక్ట్సు, కోయంబత్తూరు,

నేషనల్ సేల్సు & సర్వీసెస్ (సదరన్) లిమిటెడ్ బకింగ్‌హాంపేట, బెజవాడ.

No. 5